## వయో వృద్ధుల సమస్యలు పరిష్కరించాలి



కోదాడ ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న వయో వృద్ధులు

కోదాడ, జూన్ 13: వయో వృద్ధులు నిరాదరణకు గురికాకుండా ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించాలని సీనియర్ సిటిజన్స్ సంఘం కోదాడ అధ్యక్షులు గడ్డం నర్సయ్య, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు అన్నారు. శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. విద్యాసాగర్‌రావు, జగన్మోహన్‌రావు, శ్రీనివాసరావు, రఘువరప్రసాద్, కృష్ణమూర్తి, కోటయ్య, సాంబులు, భిక్షం, రంగారావు, బాలే మియా, రమేశ్, సత్యనారాయణ, జాన్ షరీఫ్, నరసింహారావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఉచితంగా చేయాలి

మఠంపల్లి, జూన్ 13: ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను అధికారులు ఉచితంగా నిర్వహించాలని మండలంలోని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరారు. రైతులు మాట్లాడుతూ.. కేంద్రం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ దరఖాస్తులు అధికారులు ప్రైవేట్ వ్యక్తులతో చేయించడంతో రూ.50 నుంచి రూ.100 అదనపు రుసుం వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

## బస్‌పాస్ చార్జీల పెంపుతో విద్యార్థులకు భారం



మాట్లాడుతున్న పెరుమాళ్ల సతీశ్

పాలకవీడు, జూన్13: బస్‌పాస్ చార్జీల పెంపుతో ప్రభుత్వం పేద విద్యార్థుల చదువులను దూరం చేస్తుందని బీఆర్‌ఎస్ నాయకుడు పెరుమాళ్ల సతీశ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం బస్‌పాస్‌ల ధరలు పెంచడం అన్యాయమన్నారు. తక్షణమే బస్‌పాస్‌ల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కొండల్, నాగేశ్వరరావు, హరినాయక్, రమేశ్, హనుమంతు, వీరబాబు, మహేశ్, శేఖర్, మధు పాల్గొన్నారు.

### విద్యార్థుల బస్‌పాస్ ధరలు పెంచొద్దు

సూర్యాపేటటౌన్, జూన్ 13: విద్యార్థుల బస్ పాస్ ధరలు పెంచే నిర్ణయాన్ని విరమించుకోవాలని పీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్యామ్, సల్మాన్, నితిన్, రణదీర్ పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న యోగా గురువు సుదర్శన్‌రెడ్డి

నూతనకల్, జూన్ 13: ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ యోగా చేయాలని యోగా గురువు సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి యోగాసనాలు వేయించారు. మండల వైద్యాధికారిని అశ్విత రెడ్డి, సీహెచ్‌వో చరణ్‌నాయక్, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

### మఠంపల్లి పీహెచ్‌సీలో...

మఠంపల్లి, జూన్ 13 : స్థానిక పీహెచ్‌సీలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా మాస్టర్ నరసింహారెడ్డితో కలిసి మండల వైద్యాధికారి సుధాకర్ నాయక్ యోగాపై శుక్రవారం అవగాహన కల్పించారు. డా.శ్రావ్య, యోగా మాస్టర్ రామానుజ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులు విజయవంతం చేయాలి

సూర్యాపేటటౌన్, జూన్ 13: సూర్యాపేట జిల్లా కేంద్రంలో జూలై 12, 13, 14 తేదీల్లో జరిగే కేవీపీఎస్ రాష్ట్ర స్థాయి సామాజిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి పిలుపునిచ్చారు. శుక్రవారం కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో బీజేపీ పాలనలో దళితుల జీవితాలు మరింత దుర్భరంగా మారాయని విమర్శించారు. కార్యక్రమంలో పిండిగ నాగమణి, టేకుల సుధాకర్, రవి, శ్యామ్, రమణ, నరసింహ పాల్గొన్నారు.

## గరుడ వాహన సేవ

మఠంపల్లి, జూన్ 13: మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో నృసింహుడికి నిత్యకల్యాణం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారిని పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. గరుడ వాహనంపై ఊరేగింపు చేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో నవీన్, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లో నమోదు పెంచాలి



అధ్యాపకులకు సూచనలిస్తున్న ఇంటర్మీడియట్ డిప్యూటీ సెక్రటరీ హేమచందర్

ఆత్మకూర్.ఎస్, జూన్ 13: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు పెంచాలని సూర్యాపేట జిల్లా ప్రత్యేక అధికారి, ఇంటర్మీడియట్ డిప్యూటీ సెక్రటరీ హేమచందర్ అన్నారు. శుక్రవారం నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. గతేడాది కంటే ఈసారి 30 శాతం అడ్మిషన్లు పెంచే బాధ్యత అధ్యాపకులు తీసుకోవాలని సూచించారు. ఒక పాఠశాలకు ఒక ఇంచార్జి చొప్పున ఏర్పాటు చేసి ఒక్కొక్కరు 20 అడ్మిషన్లు చేయాలన్నారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి భాను నాయక్ మాట్లాడుతూ.. జిల్లాలో 2,200 అడ్మిషన్లు ఉన్నాయని దాన్ని 3,500లకు పెంచే బాధ్యత తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపల్ గునగంటి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఉన్నారు.

### విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యం

నేరేడుచర్ల, జూన్ 13: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యంగా పని చేస్తున్నామని ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ, జిల్లా ప్రత్యేక అధికారి హేమచందర్ అన్నారు. ఆయన శుక్రవారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరంలో నేరేడుచర్ల జూనియర్ కళాశాలలో 150 మందిని చేర్పించడమే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. ఇంచార్జీ ప్రిన్సిపాల్ మద్దిమడుగు సైదులు, అధ్యాపకులు వెంకన్న, శ్రీనివాస్, నరేందర్, ప్రణతి, సునీత, అంజయ్య, నరసింహాచారి, గణేశ్, ప్రసాద్, వీరునాయక్, వెన్నెల, అపర్ణ ఉన్నారు.

### నమోదు శాతం పెంచేందుకు కృషి ..

నడిగూడెం, జూన్ 13: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ, ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి హేమచంద్ర అన్నారు. శుక్రవారం నడిగూడెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. కళాశాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో ప్రిన్సిపాల్ విజయనాయక్, అధ్యాపకులు జాని పాషా, శ్రీధర్, మహేష్, కృష్ణ, నాగరాజు, ఉపేందర్, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, రజిత, ఈశ్వర్, శ్రీనివాస్, తేజశ్రీ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య..



గరిడేపల్లిలో దుస్తులు అందజేస్తున్న ఛత్రునాయక్

గరిడేపల్లి, జూన్ 13 : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని మండల విద్యాధికారి ఛత్రునాయక్ అన్నారు. శుక్రవారం తాళ్లమల్కాపురం, సర్వారం, గరిడేపల్లి ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేశారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజారావు, గోవిందు, సంతోష పాల్గొన్నారు.

## విమాన ప్రమాద మృతులకు నివాళులు



శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎల్ఐసీ ఉద్యోగులు

కోదాడ, జూన్ 13: గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి కోదాడ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏజెంట్ల సమైక్య అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సోందిమియా, సంజీవయ్య, రాము, వెంకటాద్రి, ప్రభాకర్‌రెడ్డి, సుబ్రమణ్యం, అహమ్మద్ అలీ, వీరారెడ్డి, రాజశేఖర్, అమర్ సింగ్, విజయశంకర్, కన్నయ్య, సైదా, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరగాలి...

సూర్యాపేటటౌన్, జూన్ 13 : అహ్మదాబాద్ విమాన ప్రమాదం వల్ల 265 మంది ప్రయాణికులు, సిబ్బంది దుర్మరణం చెందడం పట్ల సీపీఎం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. విమాన ప్రమాదంపై ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేపట్టాలన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికే 100 రోజుల ప్రణాళిక



మురుగు కాల్వలో ఆయిల్‌బాల్స్ వేస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది

నేరేడుచర్ల, జూన్ 13: మున్సిపాలిటీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం అని మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 3, 11వ వార్డుల్లో తడి-పొడి చెత్త, ఎరువు తయారీ విధానంపై ర్యాలీ తీసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ వీధులను, గృహ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రతి ఫ్రైడేని డ్రై డే గా పాటించాలని కోరారు. అనంతరం మురుగు కాల్వల పూడిక తీయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఆర్పీలు, మెప్మాలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### దోమల నివారణకు కృషి చేయాలి...

సూర్యాపేటటౌన్, జూన్ 13: ప్రజలు దోమల నివారణకు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం 12వ వార్డు పిల్లలమర్రిలో ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. శిథిలావస్థకు చేరిన ఇండ్లకు నోటీసులు జారీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టీఎంసీ శ్వేత, వార్డు అధికారి నరేశ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ శివప్రసాద్, వార్డు అధికారి రాంబాబు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారులకు అక్షరాభ్యాసం



వెంపటిలో చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న టీచర్లు

తిరుమలగిరి జూన్ 13 : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జయశంకర్ బడిబాటలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఎంఈవో శాంతయ్య, ఎంపీడీవో లాజర్, తహసీల్దారు హరిప్రసాద్, మార్కెట్ చైర్‌పర్సన్ చామంతి తదితరులు చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల అభివృద్ధికి చామంతి రూ.5 వేలు అందజేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### వెంపటి పాఠశాలలో...

తుంగతుర్తి, జూన్ 13: వెంపటి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు వెంకట్రామనర్సమ్మ ఉపాధ్యాయులతో కలిసి సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో టీచర్లు పాలకుర్తి, ఎల్లయ్య, రవీందర్, ఆంజనేయులు, మాధవి, భవాని, అనిల్, విక్రమ్, కృష్ణ, రమాదేవి పాల్గొన్నారు.

### త్రిమూర్తులకు అక్షరాభ్యాసం...

ఆత్మకూర్.ఎస్, జూన్ 13: ఒకే కాన్పులో జన్మించిన ముగ్గురు పిల్లలు కేశబోయిన మునీంద్ర, మునితేజ, మునీష్‌కు ఎంపీపీ పీఎస్ పాతర్లపహాడ్‌లో ఎంఈవో దారాసింగ్ సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ప్రధానోపాధ్యాయులు అంజయ్య, కరుణాకర్‌రెడ్డి, జ్యోతి, సుధాకర్, సైదులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సహజ కాన్పులయ్యేలా అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న జిల్లా వైద్యశాఖ అధికారి చంద్రశేఖర్

అర్వపల్లి, జూన్ 13: ప్రభుత్వ ఆసుపత్రుల్లో సహజ కాన్పులు అయ్యేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది, ఆశ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సహజ కాన్పులు అయ్యేలా గర్భిణులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేశ్‌నాయక్, సీహెచ్‌వో మాలోతు బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువా అందజేత



బీరువా అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

తుంగతుర్తి, జూన్ 13: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు శుక్రవారం బీరువా అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. 1989-90లో పదోతరగతి పూర్తిచేసిన విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయ బృందం భాస్కర్, సహదేవ్, యాకయ్య, కృష్ణవేణి, రవికుమార్, రాజన్న, రాజు, నవీన్, ప్రసాద్, సునీత, ఇంతియాజ్, మధుకర్, ప్రవీణ్‌కుమార్, పూర్వ విద్యార్థులు రాములు, గణేష్, వెంకన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న తెలంగాణ యువజన సంఘం నాయకులు

సూర్యాపేటటౌన్, జూన్ 13: ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను అరికట్టి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని తెలంగాణ యువజన సంఘం నాయకులు కోరుతున్నారు. ఈ మేరకు తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు, విప్లవకుమార్, సందీప్, గౌతమ్, చారి, శివనాయక్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

### అనుమతులు లేని స్కూళ్లు సీజ్ చేయాలి....

సూర్యాపేటటౌన్, జూన్ 13: అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి సీజ్ చేయాలనీ పీడీఎస్‌యూ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా విద్యాధికారి అశోక్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. మందడి శ్రీధర్, దూదిపాల ప్రవీణ్, సాయి తదితరులున్నారు.

## ప్రశాంత జీవనానికి లోక్ అదాలత్

సూర్యాపేటలీగల్, జూన్ 13 : ప్రతి రెండు నెలలకొకసారి జరిగే లోక్ అదాలత్ నేడు శనివారం సూర్యాపేట జిల్లా కోర్టుల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మి శారద శుక్రవారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కక్షిదారులు వినియోగించుకొని ప్రశాంత జీవనం గడపాలన్నారు. లోక్ అదాలత్‌ను వినియోగించుకొని తగాదాలకు దూరండా ఉండాలని సూచించారు.

### సద్వినియోగం చేసుకోవాలి...

మునగాల, జూన్ 13: జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా ఈ నెల 14న నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడారు. రాజీతో కేసులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

## రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి



దరఖాస్తులు స్వీకరిస్తున్న వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు

చివ్వెంల, జూన్ 13: రైతు భరోసా పథకానికి అర్హులైన రైతులందరూ దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ భూమి పట్టా పాసు పుస్తకాలు పొందిన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు ఈనెల 20లోపు అందజేయాలని సూచించారు. ఏఈవో వెంకట్ రెడ్డి, శైలజ, మానస, ప్రియాంక, రైతులు ఉన్నారు.

### మునగాలలో...

మునగాల, జూన్ 13: కొత్తగా పాస్ పుస్తకాలు తీసుకొన్న రైతులతో పాటు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోని వారంతా దరఖాస్తు చేసుకోవాలని ఏవో బుంగా రాజు శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా బడుగుల జన్మదిన వేడుకలు



హుజూర్‌నగర్‌లో కేకు కట్ చేసిన బీఆర్‌ఎస్ నాయకులు

హుజూర్‌నగర్, జూన్13: బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య జన్మదిన వేడుకలను హుజూర్‌నగర్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు రాంబాబు ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు. న్యాయవాది నగేశ్ రాథోడ్, పచ్చిపాల ఉపేందర్, వెంకటేశ్వర్లు, వెంకీ, నాగరాజు, సాయి, రామకృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

నూతనకల్, జూన్ 13: మండల పరిధిలోని చిల్పకుంట్లలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులు అందించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంజులత మాట్లాడుతూ.. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు తప్పకుండా పంపించాలని కోరారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో టీచర్ ఉమా, ఆయా, చిన్నారులు ఉన్నారు.

### చిన్నారుల సంఖ్య పెంచాలి..

చిలుకూరు, జూన్13: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్యను పెంచాలని హుజూర్‌నగర్ సీడీపీవో వెంకటలక్ష్మీ అన్నారు. శుక్రవారం బేతవోలు అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి ఆమె మాట్లాడారు. సూపర్‌వైజర్లు ఉపేంద్ర, సునీత, కార్యదర్శి సత్యనారాయణ, టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న రాధికాదేశ్‌ముఖ్

హుజూర్‌నగర్, జూన్12: హుజూర్‌నగర్ మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేస్తానని మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ రాధికాదేశ్‌ముఖ్ అన్నారు. శుక్రవారం మార్కెట్ యార్డులో మొదటి సాధారణ సమావేశంలో ఆమె మాట్లాడారు. మేళ్లచెర్వు, చింతలపాలెం మండలాల్లో సబ్ మార్కెట్ యార్డు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ భూమిని కేటాయించి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. అలాగే మఠంపల్లి మార్కెట్ యార్డులో వేబ్రిడ్జి ఉపయోగంలోకి తీసుకురావాలని తీర్మానించినట్లు తెలిపారు. సభ్యులు సైదిరెడ్డి, శ్రీనివాసరావు, వెంకన్న ,నాగేశ్వర్‌రావు, కొండారెడ్డి, జానకీరాములు, కోటయ్య పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు పరిశీలన



ఈటూరులో మాట్లాడుతున్న నాగారం తహసీల్దార్ హరికిశోర్ శర్మ, చిత్రంలో ఆర్డీవో

ఆత్మకూర్.ఎస్, జూన్ 13 : మండలంలోని ఏపూరులో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సును సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు శుక్రవారం పరిశీలించారు. భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏపూరు దాచారంలో రేషన్ దుకాణాల్లో రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవరావు, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఆర్ఐ ప్రదీప్, సర్వేయర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### త్వరితగతిన పరిష్కరించాలి...

అనంతగిరి, జూన్ 12: రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీవో సూర్యనారాయణ అధికారులకు సూచించారు. శుక్రవారం ఖానాపురంలో నిర్వహించిన సదస్సును ఆయన పరిశీలించారు. రైతులిచ్చిన అర్జీలను పరిశీలించి సమాధానలిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ హిమబిందు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### ఈటూరులో 176 దరఖాస్తులు..

నాగారం, జూన్ 13: రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారమవుతాయని ఆర్డీవో వేణుమాధవ్ అన్నారు. శుక్రవారం ఈటూరులో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. భూ సంబంధిత సమస్యలపై 176 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్,౨ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గరుకు స్తంభం ఏర్పాటు

నేరేడుచర్ల, జూన్ 13: వాసవి, వనితా క్లబ్బుల ఆధ్వర్యంలో ఉదయాస్తమాన సేవలో భాగంగా నేరేడుచర్ల శివాలయంలో గోవుకు అవసరమైన గరుకు స్తంభాన్ని సంప్రదాయబద్ధంగా వేదమంత్రాలతో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఆలయ పూజారి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రాచకొండ విజయలక్ష్మి, కందిబండ శ్రీనివాస్, కందిబండ వాసంతి, కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత, సుమంత్, జ్యోతి, వాసు, కవిత, రాము, ఊర్మిళ, నటరాజ్, అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

గరిడేపల్లి, జూన్ 13: క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డా వి.నరేశ్ అన్నారు. గరిడేపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో లచ్యాతండాలో క్షయవ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. వ్యాధి నిర్ధారణ అయితే 6 నెలలకు సరిపడా పోషకాహార కిట్లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎన్.అంజయ్యగౌడ్, సిబ్బంది అశోక్, ఉపేందర్, సుధాకర్, సైదమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

గరిడేపల్లి, జూన్ 13: సర్వారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మాజీ సర్పంచ్ సాముల వెంకటరెడ్డి తన తల్లిదండ్రులు సాముల లచ్చిరెడ్డి, జానమ్మ జ్ఞాపకార్థం స్కూల్ బ్యాగులు, బాక్స్‌లను శుక్రవారం మండల విద్యాధికారి ఛత్రునాయక్ చేతుల మీదుగా అందజేశారు. ప్రధానోపాధ్యాయులు రాజారావు, చైర్మన్ త్రివేణి, ఉపాధ్యాయులు గోవిందు, సైదులు, వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితరులున్నారు.

## దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలి

మోతె, జూన్ 13: తమ ఇంటి ఇలవేల్పు ఎల్లమ్మ తల్లి పండుగ చేసుకుంటుండగా తమ బంధువులు అడ్డుపడ్డారని బాధితురాలు లచ్చమల్ల రమణమ్మ వాపోయారు. శుక్రవారం సూర్యాపేటలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. తమ చిన్న కూతురు వివాహం నిశ్చయమైందని.. మొక్కు ప్రకారం మోతేలో ఎల్లమ్మ దేవత పండుగ చేసుకుంటున్నామన్నారు. తమ బంధువులైన లచ్చమల్ల వెంకటయ్య, లచ్చుమల్ల శ్రీనివాస్ (కానిస్టేబుల్), లచ్చుమల్ల స్వప్న (ప్రభుత్వ ఉపాధ్యాయురాలు), యశోధ, లచ్చమల్ల రాజు కలిసి గుడికి వెళ్లకుండా కంచె వేసి అడ్డుపడ్డారని ఆరోపించారు. తమ అల్లుడు, కూతురు ఎల్లమ్మ దేవతను మొక్కుతుండగా అసభ్య పదజాలంతో దూషించారన్నారు. ఇదే విషయాన్ని ఎస్సైకి చెప్పినప్పటికి తమనే బెదిరించారన్నారు. పోలీసు ఉన్నతాధికారులు విచారణ చేసి మోతే ఎస్సై యాదవేందర్‌రెడ్డితో పాటు తమను బెదిరించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆలయంలో చోరీ

నడిగూడెం, జూన్ 13: మండల పరిధిలోని వేణుగోపాలపురంలో గల తిరుపతమ్మ ఆలయంలో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హుండీని పగులగొట్టారు. హుండీలోని రూ.15,000 అపహరించుకుపోయినట్లు ఆలయ చైర్మన్ దారపునేని నరేశ్ తెలిపారు. చోరీ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

## కాపర్ వైర్ అపహరణ

పాలకవీడు, జూన్ 13: మండల కేంద్రంలోని శివారులో ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం చేసి కాపర్ వైర్ చోరీ చేసి ఘటన గురువారం రాత్రి చోటుచేసుకొంది. బాధిత రైతుల వివరాల ప్రకారం... పాలకవీడు శివారులో 20 మంది రైతులు కలిసి సప్పిడి నాగిరెడ్డి అనే రైతు పొలం వద్ద 25 కేవీకే సంబంధించిన మూడు సింగిల్ ఫేజ్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసుకొన్నారు. రెండు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లను ధ్వంసం చేసి కాపర్ వైర్‌తో పాటు, ఆయిల్‌ను దొంగిలించారు. గతేడాది ఇదే విధంగా చోరీ చేశారని, విద్యుత్ అధికారులు 75 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను అందజేసి తమకు న్యాయం చేయాలన్నారు. చోరీకి సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**
★ సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

**SSC MEMO పోయినది**
★ చిలుముల త్రివేణి, D/o. చిలుముల క్రిష్ణయ్య, R/o. H.No. 5-48/3, లక్ష్మీపురం (గ్రా), తిప్పర్తి (మం), నల్లగొండ జిల్లా. నా యొక్క ఒరిజినల్ SSC MEMO (Reg.No: 1829100762) పోయినది. దొరికిన వారు సం|| 7675013207

**FOR SALE**
★ సూర్యాపేట పాత మెయిన్ రోడ్డులో 600 చ||గజాల నాగేంద్ర కిరాణం, శ్రీనివాసు అపరాల షాపు వెనుక Sale / Development చేయుటకు గలదు. సంప్ర : 9848948440

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638